క్లుప్తంగా

సేవాలాల్ దీక్షలో గిరిజనులు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని పలు తండాల్లో గిరిజనులు శుక్రవారం సేవాలాల్ మహరాజ్ దీక్షలు తీసుకున్నారు. మహాశివరాత్రి నుంచి శ్రీరామనవమి వరకు 41 రోజుల పాటు మండల దీక్షను చేసిన అనంతరం సేవాఘడ్‌కు వెళ్లి స్వామిని దర్శించుకుంటామని వారు పేర్కొన్నారు.

జోరుగా ఉపాధి హామీ పనులు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జోరుగా జరుగుతున్నాయి. చెరువుల్లో ఉన్న మట్టిని తొలగించడం, కందకాలు తవ్వడం, కుంటల్లో పూడికతీత వంటి పనులు జరుగుతున్నాయి. మండలంలో 9,730 జాబ్‌కార్డులు ఉండగా 1,500మంది కూలీలు పనిచేస్తున్నారు. ఈనెల 11వతేదీ నుంచి మరికొంత మంది కూలీలు హాజరవుతారని అధికారులు తెలిపారు. అధికారులు గ్రామాల్లోని ఆయా పని ప్రదేశాల్లో తిరుగుతూ పనులను పరిశీలిస్తున్నారు.

నేడు కుస్తీ పోటీలు

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని మైలారం గ్రామంలోని రాజేశ్వర ఆలయం వద్ద నేడు కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని, పోటీల్లో పాల్గొనేందుకు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి మల్లయోధులు వస్తారన్నారు.

కొర్పోల్‌లో..

లింగంపేట(ఎల్లారెడ్డి):మండలంలోని కొర్పోల్ హరిహర దేవాలయం వద్ద మహా శివరాత్రి సందర్భంగా ఆదివారం కుస్తీపోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం భక్తులకు అన్నదానం, ప్రత్యేక పూజలు చేస్తారు.చివరి రోజు ఆదివారం కుస్తీపోటీలు నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన చివరి కుస్తీకి 4 తులాల వెండి కడెం బహూకరిస్తామన్నారు.

మహనీయుల జయంతిని ఘనంగా నిర్వహిస్తాం



బాన్సువాడ : వచ్చే నెలలో జరిగే మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహిస్తామని అంబేడ్కర్ అవార్డు గ్రహీత అయ్యాల సంతోష్ అన్నారు.శుక్రవారం ఆయన బాన్సువాడలో మాట్లాడారు.వచ్చే నెలలో అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం,జ్యోతిబా పూలే జయంతులు ఉన్నాయని వాటిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దళిత సంఘాల నాయకులు పాండురంగం, కాదేపురం గంగాధర్, మైశయ్య, ప్రశాంత్ తదితరులున్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ



బాన్సువాడ : వికసిత్ భారత్‌లో భాగంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మేనిఫెస్టో కోసం బీజేపీ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా శుక్రవారం బాన్సువాడ, బీర్కూర్ మండల కేంద్రాల్లో బీజేపీ ప్రచార రథం ఏర్పాటు చేసి మేనిఫెస్టో కోసం ప్రజాభిప్రాయం సేకరించింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చీదరి సాయిలు, నాగేళ్ల సాయికిరణ్, సాయిబాబా, రవి, శంకర్, సంపత్ తదితరులున్నారు.

బాన్సువాడను జిల్లాగా ప్రకటించాలి

నస్రుల్లాబాద్(బాన్సువాడ) :మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ మండల కమిటీ ప్రతినిధులు ప్రధాని మోదీకి తమ విన్నపాలను పోస్ట్‌ద్వారా పంపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సున్నం సాయిలు మాట్లాడుతూ బాన్సువాడను జిల్లాగా ప్రకటించాలని, రైల్వే లైన్, మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని, వికసిత్ భారత్‌లో భాగంగా అభివృద్ధిచేయాలని కోరారు. కార్యక్రమంలో కంది మల్లేశ్, సాయిలు, పర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద శుక్రవారం ఏఎస్సై నర్సయ్య ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. పెండింగ్ చలాన్‌లను చెల్లించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మద్నూర్‌లోని శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు



భిక్కనూరులోని సిద్దరామేశ్వరాలయంలో..



లింగంపేటలోని శివాలయంలో..



జిలా కేంద్రంలోని విరలేశ్వర ఆలయంలో..

శివనామస్మరణలో..

- భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- నిష్టతో ఉపవాస దీక్షలు, జాగరణ
- నేడు పలుచోట్ల అన్నదానాలకు ఏర్పాట్లు

మహాశివరాత్రి సందర్భంగా శైవక్షేత్రాలన్నీ భక్తులతో సందడిగా మారాయి. నియోజకవర్గాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. నేడు పలు ఆలయాల్లో అన్నదానాలకు ఏర్పాట్లు చేశారు.



సదాశివనగర్‌లోని పద్మాజీవాడిలో..



రాజంపేటలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు



దోమకొండలోని శివరాంమందిర్‌లో ఉమామహేశ్వరుల కల్యాణం



శివుడి వేషధారణలో..



బీర్కూర్‌లోని జోడులింగాల ఆలయంలో..



ఎల్లారెడ్డిలోని నీలకంఠేశ్వరాలయంలో..



ఎల్లారెడ్డి విరలేశ్వరుడి ఆలయంలో..



తాడ్వాయిలోని శబరిమాత ఆశ్రమంలో..



పెద్దకొడప్‌గల్‌లోని పాపహరేశ్వర శివాలయంలో..



గాంధారిలోని భోగేశ్వరాలయంలో..

నాగిరెడ్డిపేటలో..



త్రిలింగేశ్వరాలయంలో బారులు తీరిన భక్తులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మహాశివరాత్రిని పురస్కరించుకొని నాగిరెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలలో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గ్లోబల్ తెలంగాణ వ్యవస్థాపకులు విశ్వేశ్వర్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఐలు ఆలయంలో పూజలు చేశారు. శాస్త్రవేత్త పైడి యెల్లారెడ్డి, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రవీందర్‌నాయక్, నాగిరెడ్డిపేట ఎస్సై రాజు ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు.

మద్నూర్‌లో..

మద్నూర్(జుక్కల్) : మండలంలోని సలాబత్‌పూర్ వద్ద గల ప్రసిద్ధి చెందిన శివాలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయం తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో ఉండటంతో మన ప్రాంతంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించడంతో సందడి నెలకొంది. నేడు అన్నదానం చేయనున్నారు.



సోమలింగాల ఆలయంలో పూజలు

దుర్కిలో..



లింగానికి అభిషేకం చేస్తున్న పోచారం దంపతులు

నస్రుల్లాబాద్ : మండలంలో గల శివాలయాలు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులతో కిక్కిరిసిపోయాయి. అలాగే దుర్కి గ్రామ శివారులోని సోమలింగాల వద్ద బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తన భార్య పుష్పవతితో కలిసి అభిషేకం చేశారు.

ఎమ్మెల్యే కేవీఆర్..

దోమకొండ/రామారెడ్డి: దోమకొండ మండలంలోని శివరాం మందిర్ ఆలయంలో, రామారెడ్డి మద్దికుంట అడవి ప్రాంతంలో వెలిసిన స్వయంభు బుగ్గరామలింగేశ్వరుడికి శుక్రవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజు, కౌన్సిలర్లు పండ్ల ప్రవీణ్, మద్దికుంట బీజేపీ నాయకులు తదితరులున్నారు.



దోమకొండ శివరాంమందిర్‌లో శివరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

బుగ్గకు పోటెత్తిన భక్తులు



స్వామివారి కల్యాణోత్సవం

రామారెడ్డి : మహాశివరాత్రిని పురస్కరించుకొని శైవక్షేత్రాల్లో శుక్రవారం ఉదయం నుంచి భక్తులు బారులు తీరారు. శ్రీరాముడు ప్రతిష్ఠించి కొలిచిన మద్దికుంట గ్రామంలో వెలిసిన బుగ్గ రామలింగేశ్వరుడి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఆదివారం ఉదయం అగ్నిగుండాలను నిర్వహిస్తామని ప్రధాన పూజారి ప్రభాకర్ పంతులు ఈ సందర్భంగా తెలిపారు.

నిజాంసాగర్‌లో..



చంద్రమౌళీశ్వరాలయంలో భక్తుల పూజలు

నిజాంసాగర్(జుక్కల్) : నిజాంసాగర్, మహమ్మద్‌నగర్, పిట్లం, జుక్కల్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో శుక్రవారం మహిళలు, భక్తులు అభిషేకాలు, అర్చనలు, హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున నుంచి శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి.



చిట్యాలలోని రాజరాజేశ్వరాలయంలో పూజలు

తాడ్వాయిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని సంతాయిపేట్, క్రిష్ణాజివాడి, చిట్యాల, తాడ్వాయి, ఎర్రాపహాడ్, దేమికలాన్, చందాపూర్, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో వేదపండితులచే వేదమంత్రాల మధ్య ప్రత్యేకపూజలు చేశారు. ఆలయంలోని స్వయంభూలింగేశ్వరుడిని భక్తితో కొలిచారు. భీమేశ్వరాలయం వద్ద ఉత్తరం నుంచి దక్షణం వైపు ప్రవహిస్తున్న వాగులో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ జిల్లాల నుంచి భక్తులు భారీసంఖ్యలో తరలి వచ్చారు. రాత్రి జాగరణ చేశారు. నేడు అన్నదానం ఉంటుందన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



బాన్సువాడ పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న సీఐ కృష్ణ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లాలోని మహిళా ఉద్యోగులను సన్మానించారు. పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు మహిళలను సన్మానిస్తూ వారి సేవలను కొనియాడారు.



జిల్లా కేంద్రంలో మహిళా కానిస్టేబుళ్లకు..



జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ కార్యాలయంలో..



దేశాయిపేట్‌లో..



జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమంలో..



హసన్‌పల్లిలో..

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కొరకు శుక్రవారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విద్యకోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రహరీ నిర్మాణం కోసం రూ. 32 లక్షల 58 వేలు, వంటశాల గదుల కోసం రూ. 8 లక్షల 80 వేలు, మరుగుదొడ్ల కోసం రూ. 7లక్షల 91 వేలు ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా మంజూరయ్యాయన్నారు. పనులు పక్కాగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, మోహన్, శ్యామప్ప పటేల్, సంజీవ్ తదితరులున్నారు.

నేడు మోటివేషనల్ స్పీకర్ మునావర్ జమా రాక

బాన్సువాడ రూరల్ : ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మునావర్ జమా శనివారం బాన్సువాడకు రానున్నట్లు మదర్సా అబ్దుల్లా బిన్ అబ్బాస్ నిర్వాహకులు ముఫ్తీ ఉమర్ బిన్ ఈసా ఖాస్మీ తెలిపారు. మదర్సా వార్షికోత్సవంలో భాగంగా కొయ్యగుట్టలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సాయంత్రం 6 గంటలకు మునవర్ జమా మాట్లాడుతారన్నారు.

తప్పుడు ప్రచారం మానుకోవాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నిజాంసాగర్(జుక్కల్) : నాగమడుగు ఎత్తిపోతల పథకంపై మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే తప్పుడు ప్రచారం మానుకోవాలని నిజాంసాగర్ మండల కాంగ్రెస్ నాయకులు జయప్రదీప్, ప్రజాపండరి పేర్కొన్నారు. శుక్రవారం నాగమడుగు వద్ద విలేకరులతో మాట్లాడారు. మంజీరా నదిపై నిర్మిస్తున్నటువంటి నాగమడుగు ఎత్తిపోతల పథకంపై మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే తప్పుడు ప్రచారం చేస్తూ, రైతులను రెచ్చగొడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాగమడుగు ఎత్తిపోతలకు కేవలం 11.5 ఎకరాలు భూమి అవసరమని చెప్పడంతో రైతులు ముందుకొచ్చారని, ఆ తర్వాత ప్రాజెక్ట్ రీడిజైన్ చేసి సుమారు 300 ఎకరాలు సేకరించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఒడ్డేపల్లి, కొమలంచ, జక్కాపూర్, గ్రామాల శివార్లలో రైతులు భూములు ఇచ్చేందుకు సిద్ధంగా లేరన్నారు. నాగమడుగు ఎత్తిపోతల నిర్మాణ పనుల సందర్శనకు వచ్చిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుకు ముంపు బాధిత రైతులు తమను ఆదుకోవాలని కోరారన్నారు. ఎత్తిపోతల పనుల డిజైన్ మార్చి, రీడిజైన్ చేయాలని రైతులు కోరారన్నారు. భూముల ముంపు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, రీడిజైన్ చేసేలా చూస్తానని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చెప్పారన్నారు. ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే తప్పుగా ప్రచారం చేస్తూ, రైతులను రెచ్చగొట్టవద్దన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి నాయకులు నాగభూషణం, రాజరాం, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం



నిజాంసాగర్(జుక్కల్) : బీఆర్ఎస్ హయాంలో జుక్కల్ అభివృద్ధి శూన్యమని, ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పిట్లం మండల కాంగ్రెస్ నాయకుడు, న్యాయవాది రాంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గానికి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన హన్మంత్ సింధే చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, శివ, శ్రీనివాస్‌రెడ్డి, రామాగౌడ్, సాయినాథ్ తదితరులున్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి





అక్కంపల్లిలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, నిజాంసాగర్‌లో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని అక్కంపల్లిలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి ప్రారంభించారు. నాణ్యతతో పనులు జరగాలని కాంట్రాక్టర్‌ను వారు ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస నాయకులు సిద్దిరాములు, హైమద్, రాజు, మసూద్, రమేశ్, హుస్సేన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్(జుక్కల్) : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు జయప్రదీప్, మల్లికార్జున్ ప్రారంభించారు. పాత బస్టాండ్ ప్రాంతంలోని కాలనీకి సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులివ్వడంతో పనులకు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రజా పండరి, శ్రీనివాస్, రాములురాథోడ్, అనీస్, లక్ష్మణ్‌దాస్ ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

మాచారెడ్డి : పురాతన శివాలయం అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావులు అన్నారు. మహా శివరాత్రి సందర్భంగా పాల్వంచ మండలం బండరామేశ్వరపల్లి గ్రామంలోని పురాతన శివాలయాన్ని వేర్వేరుగా సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కల్యాణ మండపం నిర్మాణం కోసం రు. 5లక్షలు, స్వామి వారి వెండి కిరీటం కోసం రు. 75 వేలు విరాళం ఇస్తానని హామీ ఇచ్చారు.

బాధిత కుటుంబానికి చేయూత

మాచారెడ్డి : మండలంలోని గజ్యానాయక్ తండాలో అనారోగ్యంతో మతి చెందిన మేదరి సత్తవ్వ కుటుంబానికి షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా రూ. 5వేలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నౌసిలాల్ నాయక్ తదితరులున్నారు.

మండలంలోని కాకుల గుట్ట తండాలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నౌసిలాల్ నాయక్ సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి రు10లక్షలు మంజూరు చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు.